నేరేడుచర్లలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నేరేడుచర్ల, జూన్ 3: ప్రభుత్వ పాఠశాలల్లోనే పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్ అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో 'మన పిల్లల్ని మన ఊరి బడిలోనే చేర్పిద్దాం' అనే నినాదంతో ఏర్పాటు చేసిన కళా జాతను మంగళవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్. శ్రీనివాస్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్‌లతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామన్నారు. కార్యక్రమంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు యూటీఎఫ్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.శ్రీనయ్య, అక్కయ్య బాబు, నాగేశ్వరరావు, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య, రవీందర్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

పిల్లలను సర్కారు బడికి పంపించాలి

కోదాడ టౌన్, జూన్ 3: మన ఊరి పిల్లలను మన పాఠశాలల్లోనే చేర్పించి మన ఊరి బడిని కాపాడుకుందామని టీఎస్‌యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సోమయ్య అన్నారు. మంగళవారం కోదాడ యూటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల నమోదు ప్రచార జాత వాహనాన్ని పట్టణంలో ప్రారంభించి మాట్లాడారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. పాండురంచారి, జ్యోతి, టీఏ జనార్దన్, గెజిటెడ్ హెచ్ఎంలు శ్రీదేవి, పిచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.

తాటిపాములలో స్థల పరిశీలన చేస్తున్న డీఈవో అశోక్

పాఠశాల నూతన భవన స్థల పరిశీలన

తిరుమలగిరి జూన్ 3: మండల పరిధిలోని తాటిపాములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో కలిసి మంగళవారం నూతన భవన స్థలాన్ని పరిశీలించారు. గతంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ పాఠశాలలకు నూతన భవనాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని ప్రకటించిన సందర్భంలో స్థల పరిశీలన చేసినట్లు డీఈవో అశోక్ తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

జీలుగ విత్తనాలతో భూమి సారవంతం

తిరుమలగిరి జూన్ 3 : జీలుగ విత్తనాలతో భూమి సారవంతం అవుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సబ్సిడీపై రైతులకు జీలుగ విత్తనాలు అందించారు. ఆయన మాట్లాడుతూ.. అవసరం ఉన్న రైతులు పట్టాపాస్ పుస్తకంతో పాటు ఆధార్ జిరాక్స్‌తో పీఏసీఎస్ కార్యాలయంలో జీలుగ విత్తనాలు పొందవచ్చని తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ రెఫరీగా కొంపెల్లి వీరాస్వామి

గరిడేపల్లి, జూన్ 3: గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి వీరాస్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం బీచ్‌లో ఈనెల 5 నుంచి 8 వరకు నిర్వహించే 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు టెక్నికల్ ఆఫీషియల్ (అంపైర్)గా ఎన్నికైనట్లు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసారి వీరేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరాస్వామి ప్రస్తుతం హైదరాబాద్‌లో జాన్సన్ గ్రామర్ స్కూల్ సీబీఎస్సీ నాచారం స్కూల్‌లో కబడీ కోచ్‌గా ఉద్యోగం చేస్తున్నాడు.

సీజ్ చేసిన వాహనాల వేలం

తుంగతుర్తి, జూన్ 3: తుంగతుర్తి ఎక్సైజ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు ఎక్సైజ్ క్రైమ్ కేసులో స్వాధీనం చేసుకున్న వాహనాలను వేలం వేస్తున్నట్లు సీఐ రజిత మంగళవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. అక్రమ మద్యం అమ్మకాల్లో పట్టుబడిన బైక్‌లను వేలం నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న ప్రజలు పాల్గొనాలని కోరారు.

వాటర్ షెడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలి

అర్వపల్లి, జూన్ 3 : వాటర్ షెడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మాపురంలో వాటర్ షెడ్డు పథకం పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో వాటర్ షెడ్డు పథకం కింద నాలుగు ఊట కుంటలు నిర్మాణం, ప్రస్తుతం 25 రాక్‌ఫిల్డ్ డ్యామ్‌లు, 10 నిండిరాళ్ల కట్ట పనులు జరుగుతున్నాయని తెలిపారు. సహజన వనరుల యాజమాన్య కార్యక్రమం కింద రూ.61 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.18.61 లక్షల పనులు పూర్తయినట్లు వివరించారు. మిగిలిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో వీవీ అప్పారావు, వాటర్ షెడ్డు పథకం ప్రాజెక్టు ఆఫీసర్ వినయ్ భార్గవ్, నగేశ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాపురంలో వాటర్ షెడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

తుంగతుర్తి, జూన్ 3: ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తిచేయాలని లెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి, వెంపటి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. డీఆర్‌డీవో అప్పారావు, ఆర్డీవో వేణుమాధవ్, ఎంపీడీవో శేషుకుమార్, ఏపీఎం రాంబాబు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

సూర్యాపేట, జూన్ 3: సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ అధికారులకు సూచించారు. మంగళవరాం కలెక్టరేట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆర్బీఎస్‌కే, జిల్లా ఉప వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. క్షయ, కుష్టు వ్యాధి, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులందరికి క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ చంద్రశేఖర్, జయమానూరి, కోటిరత్నం, నాజియ, శ్రీశైలం పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

నకిలీ విత్తనాలను అరికట్టాలి

అర్వపల్లి, జూన్ 3: మార్కెట్లో నకిలీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసీల్దార్‌కు వివిధ డిమాండ్లతో వినతిపత్రాన్ని అందజేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ కాల్వల వెంట చెట్లు పెరిగిపోయి, తూములు ధ్వంసమై, కాల్వలు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయన్నారు. వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందజేసి వ్యవసాయ రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గంట నాగయ్య, ధర్మాజీ, నసయ్య, సంజీవ పాల్గొన్నారు.

నూతనకల్, జూన్ 3: నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సంకి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. మార్కెట్లో నకిలీ విత్తనాలు ఉండటంతో రైతులు మోసపోతున్నారని ఆరోపించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు, ముప్పాని సుదర్శన్, మున్నా అశోక్, గడ్డం శ్రీను, గడ్డం పాపయ్య, సోమయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

చివ్వెంల, జూన్ 3: నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భద్రూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనాలపై ఆయన మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సూర్యాపేట వ్యవసాయ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, ప్రణవి పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్, జూన్ 3 : రైతులు నాణ్యమైన విత్తనాలను వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం కేసారంలో విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. సాగర్, లింగయ్య, బి.కృష్ణ సందీప్, ముత్తయ్య, సుష్మ, లక్ష్మి, అనూష, స్వాతి పాల్గొన్నారు.

నేరేడుచర్ల, జూన్ 3 : రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని, తద్వారా అధిక దిగబడి వస్తుందని ఏవో జావిద్ అన్నారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం– రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని మంగళవారం మండలంలో ప్రారంభించారు. రైతులు, ఏఈవోలు ఉన్నారు.ప్రియాంక, శైలజ, వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మునగాలలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ మానస

ఆత్మకూర్.ఎస్, జూన్ 3 : మండలంలోని ఆత్మకూర్.ఎస్ రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి వచ్చిన శాస్త్రవేత్త భద్రు నాయక్ మంగళవారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి దివ్య, వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్, శివ మూర్తి, పవన్, బాలాజీ, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మునగాల, జూన్ 3 : మండల కేంద్రంలో భారత వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ మానస, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త కిరణ్ మాట్లాడారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని కోరారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఏవో బుంగ రాజు, కోటేశ్వరారవు, రైతులు పాల్గొన్నారు.

గరిడేపల్లి, జూన్ 3 : వికసిత్ కృషి సంకల్ప అభియాన్ జూన్ 12 వరకు చేపట్టనున్నట్లు హైదరాబాద్‌కు చెందిన ఐసీఏఆర్, నార్మ్ డైరెక్టర్ డా.గోపాల్ లాల్ తెలిపారు. మంగళవారం గానుగబండ, గారకుంటతండా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్తలు వెంకటకుమార్, నిర్మల, పద్మావతి, సుమన్, నరేశ్, ఎన్.సుగంధి, ఉద్యాన వ్యవసాయ విస్తరణ అధికారి ఉన్నారు.

చింతలపాలెం, జూన్ 3: ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ఆసక్తి కలిగిన ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి సన్న గింజ వరి విత్తనాలు 5 కిలోలు, చిరు సంచులు, పెసర రకం ఎంజీజీ 385(2 కేజీ) చిరు సంచులు అందజేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి శంశాక్ చెప్పారు. శాస్త్రవేత్త స్వాతి, సంధ్య, దుర్గాభవాని పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

తడి, పొడి చెత్త వేరు చేసి అందివ్వాలి

సూర్యాపేటటౌన్, జూన్ 3 : ప్రతి రోజూ ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్‌కు ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా 2వ రోజు మంగళవారం పట్టణంలోని కోమటికుంట ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో అవగాహన కల్పించి మాట్లాడారు. వీధుల్లో తిరుగుతున్న కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని చెప్పారు. వార్డుల్లో నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుపతయ్య, యేనేపల్లి యాదగిరి, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, శివాజీ, సీవోలు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన అఖిల పక్షం నాయకులు

విగ్రహాల ఏర్పాటుకు ఆటంకం కలిగించొద్దు

నేరేడుచర్ల, జూన్ 3 : నేరేడుచర్లలో ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు అడ్డంకులు కలిగించొద్దని అఖిలపక్ష నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి పక్కన తాత్కాలికంగా అంబేద్కర్, జ్యోతిరావు పూలే దంపతుల ఫ్లెక్సీలు ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడారు. డి. ధనుంజయనాయుడు, రాపోలు నవీన్, కొణతం నాగిరెడ్డి, కొదమగుండ్ల నగేశ్, వాస పల్లయ్య, వెంకటయ్య, శ్రీను, చంద్రయ్య, నాయకులు ఉన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌లో 'జయ' విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట అర్బన్ జూన్ 3 : ఐఐటీ , జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో 13 మంది ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించినవారిని ఆయన అభినందించారు. ఐఐటీలో తేజశ్రీ 1505 ర్యాంకు, సీహెచ్.హన్షితశ్రీ 2040 ర్యాంకు, జె.మేనక 2146 ర్యాంకు, టి.అమూల్య 4877 ర్యాంకు, బి.లాస్య 5766 ర్యాంకు,డి.జగదీష్ రాజు 8076 ర్యాంకు సాధించి ప్రతిభ చూపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌లు బింగి జ్యోతి, జిల్లా పద్మ విద్యార్థులను అభినందించారు. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం

తిరుమలగిరి, జూన్ 3 : జలాల్‌పురంలో మంగళవారం రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టంలో ఎక్కువ శాతం దరఖాస్తులు తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కారమవుతాయని చెప్పారు. రైతుల నుంచి 91 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి, డీఆర్డీఏ పీడీ అప్పారావు, ఆర్డీవో వేణుమాధవ్, డీపీవో యాదయ్య, తహసీల్దార్ పాల్గొన్నారు.

మునగాల, జూన్ 3: భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతుల భూ సమస్యలన్నీ పరిష్కరించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొక్కిరేణిలో కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల రైతులకు ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం రైతులు పలు రకాల భూ సమస్యలపై 39 మంది దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యానారాయణ, తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, ఆర్ఐ రామారావు, ఎంపీవో సంపత్, గవాస్కర్, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొక్కిరేణిలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 3: రైతులు భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం వేపలసింగారంలో మాట్లాడారు. అనంతరం మేళ్లచెర్వులో రైతులు తమ భూసమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు సదస్సును సందర్శించి, ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఎంపీడీవో ఖాజా అజ్గర్‌అలీ, సీనియర్ అసిస్టెంట్ జానకిరాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి, జూన్ 3 :కేశవాపురం, గానుగబండ గ్రామాల్లో మంగళవారం తహసీల్దార్ దయానందం మాట్లాడారు. ఆర్ఐ రవీందర్ రెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్, జూన్ 3: సోలిపేట, రామన్నగూడెం గ్రామాల్లో భూ భారతి అవగాహన సదస్సులో తహసీల్దార్ కృష్ణయ్య మాట్లాడారు. నాయబ్ తహసీల్దార్ లావణ్య, ఆర్ఐలు గోపి, శ్రీధర్, సిబ్బంది సందీప్, కపిల్ తదితరులు ఉన్నారు.

మేళ్లచెర్వు, జూన్ 3: మేళ్లచెర్వులో రైతులు తమ భూసమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు సదస్సును సందర్శించి, ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఎంపీడీవో ఖాజా అజ్గర్‌అలీ, సీనియర్ అసిస్టెంట్ జానకిరాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

అర్జంటుగా కావలెను
★Part time/full time jobs PMCCS SVE ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. అర్హత:Inter/Degree, Cont: 9010925134, 8688689268.
NLG_329463

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

LONG TERM COACHING
★BiPC-NEET & MPC-IIT Longterm Coaching Starts Immediately, Sri Chaitanya Jr. College, Hyderabad Contact K. Ashok Reddy, AO-9441884705
NTK-330300

CHANGE OF NAME
I, PACHVA VENKATESWARLU Alias PACHVA VENKATESHWARLU S/o. Anjaneyulu, R/o. H.No. 7-648, Bangarugadda, Miryalaguda (M), Nalgonda Dist., T.G. My name is PACHVA VENKATESWARLU (Old Name) Have changed my name as PACHVA VENKATESHWARLU (New Name) as per Astrology.

పేరు మార్పు కోసం
నిర్వంగి డింపుల్, D/o. కృష్ణ. నా వయస్సు 18 సంవత్సరాలు, డిగ్రీ విద్యార్థిని, R/o. H.No. 2-143, గ్రా॥ జిల్లాకోవ్లి, మం॥ భూదాన్ పోచంపల్లి, జిల్లా॥ యాదాద్రి భువనగిరి. నా ఆధార్ కార్డులో పేరు నిర్వంగి దీపల్‌గా ఉండగా, ఇప్పుడు నిర్వంగి డింపుల్‌గా మార్పు చేయడమైనదని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

బక్రీద్ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సూర్యాపేటటౌన్, జూన్ 3 : బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. హిందూ ముస్లిం మత పెద్దలు, సీఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణయ్య, జయప్రకాశ్ రెడ్డి, ఎస్ఐలు ఏడుకొండలు, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్ పాల్గొన్నారు.

పాస్ తీసుకున్నా టోల్ చార్జీ వసూళ్లు!

★ పట్టించుకోని అధికారులు

నేరేడుచర్ల, జూన్ 3: నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి మూసీ నది వంతెన సమీపంలో భద్రాచలం– జడ్చర్ల జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్‌గేట్ యాజమాన్యం ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతున్నది. వాహన యజమానుల నుంచి నెలవారీ పాస్ తీసుకున్నప్పటికీ తిరిగి టోల్ వసూళ్లు చేయడంతో వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం టోల్ ప్లాజా నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోపు రూ.350 చెల్లించి నెలవారీ పాస్ తీసుకొని ప్రయాణించే అవకాశం ఉన్నది. ఈ నిబంధన ప్రకారం నేరేడుచర్ల పట్టణం, మండలానికి చెందిన పలువురు వాహన యజమానులు పాస్ తీసుకున్నప్పటికీ వాహన ఫాస్ట్‌ట్యాగ్ కార్డు నుంచి తిరిగి టోల్ వసూలు చేస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. జూన్ 1న TG 29 1656 నెంబర్ గల వాహనదారుడు నెలవారీ పాస్ తీసుకున్నాడు. 3న (మంగళవారం) పని నిమిత్తం ఆయన కారు తీసుకొని టోల్‌గేట్ వద్ద నుంచి వెళ్లగా ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా కూడా టోల్ వసూలు చేశారు. ఈ విధంగానే మరి కొన్ని వాహనాలకు కూడా వసూళ్లు చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని వాహన యజమానులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయమై టోల్ ప్లాజా సిబ్బందిని ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు.

ఒత్తిడిని అధిగమించేందుకే యోగా శిక్షణ

సూర్యాపేటటౌన్, జూన్ 3: శాంతి భద్రతల రక్షణ, బందోబస్తు తదితర విధులతో పని ఒత్తిడికి గురవుతున్న పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు సిబ్బందికి యోగా శిక్షణ తరగతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఏఆర్ డీఎస్పీ నరసింహచారి, యోగా శిక్షకులు పాపిరెడ్డి గురూజీ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

బర్రెను ఢీకొట్టిన బైక్: యువకుడి మృతి

గరిడేపల్లి, జూన్ 3 : బర్రెను బైక్ ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం మండల పరిధిలోని కోదండరాంపురంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మచ్చ సందీప్ (32) పని నిమిత్తం సోమవారం మఠంపల్లి మండల పరిధిలోని పెదవీడులో తన అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో రాయినీగూడెం శివారులోని రైస్‌మిల్ వద్ద రాత్రి 11 గంటల సమయంలో పొలంలో నుంచి రోడ్డుపైకి వస్తున్న బర్రెను గమనించలేదు. అదుపుతప్పి బైక్‌తో ఢీకొట్టగా సందీప్ తలకు తీవ్ర గాయాలై స్పృహ కోల్పోయాడు. 108లో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలికంటి నరేశ్ తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

చింతలపాలెం, జూన్ 3: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజీలో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంఈవో శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీహెచ్ డబ్ల్యూ, సీఈసీ గ్రూపుల్లో అర్హత ఉన్న మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. తెల